తెలంగాణ మెట్రో తెలుగు డైలీ

మంగళవారం 13-08-2024 హైదరాబాద్ వెల,రూ : 2.00




# అక్రమ ఇసుక దందా





**పట్టపగలు పట్టా లేకుండా**

**అక్రమంగా ఇసుక దందా**

**ఆన్లైన్ లేకుండా ఇసుక తరలింపు**

**పట్టించుకోని జిల్లా స్థాయి, స్థానిక అధికారులు**

**ప్రమాదాలకు పొంచి**

**ఉన్న రహదారిపై ఇసుక తరలింపు**

**ములుగు ప్రతినిధి**

మెట్రో తెలంగాణ డైలీ:

వాణి)ములుగు జిల్లాలో మళ్ళీ ఇసుక దందా జోరుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడమే మానేశారు.ఇన్నాళ్లు వర్షాలు పడటంతో ఆగిన ఇసుక దందా మళ్ళీ జోరందుకుంది ఆన్లైన్ తో పని లేదు జిల్లా మండల స్థానిక అధికారుల ఆదేశాలు అసలు అవసరమే లేదు కాంట్రక్టర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా ఇసుక అక్రమాయాలకు అడ్డాగా మారింది ఈ ములుగు జిల్లా గడ్డ.గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లా వాజేడు మండలం చేరుకూరు నుంచి చింతూరు లక్ష్మిపురం వెళ్లే రాహాధరి పూర్తిగా గుంతల మయంగా మారాయి గ్రమస్తులు ప్రయాణం చేసేందుకు బయపడుతున్నా నేపథ్యంలో ధర్మావరం 2 ఇసుక క్వారీలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో లారీలతో ఇసుకను రహాధరిని కమ్ముకునేల అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు.ఇదంతా జరుగుతున్న అధికారులు మాత్రం ఏమి ఎరుగనట్లు వ్యవహరిస్తున్నారు ఇసుక అధిక లోడింగ్ తో లారి పై కనీస పట్టా కూడా లేకుండా ప్రమాద కరంగా ఇసుక తరలిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ ఇసుక దందా ఇంకా జరుగుతుంది తప్ప వీటిని అడ్డుకునే వారు లేరని స్థానిక గ్రమస్తులు అవస్థలు పడుతున్నారు.

### మైనింగ్ అధికారులు ఎక్కడ

రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాలతో ఇసుక లారీలలో అధికంగా ఇసుక లోడింగ్ చేసి అక్రమంగా తరలిస్తున్న స్థానిక అధికారులు జిల్లా వైపు నుంచి పోతున్న అటు జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక అక్రమార్కులు ఆగడాలు మరింత రెచ్చిపోయి పట్టపగలే తరలిస్తున్నారు ఇదంతా చూస్తుంటే అధికారులు కాంట్రాక్టర్ ఒక్కటై ఈ దందా కొనసాగుతుంది అనే అనుమానాలు ఎదురవ్వుతున్నాయి.

### గుంతలతో చితికిపోయిన చింతూరు రహదారి

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అధికంగా తిరుగుతున్న ఇసుక లారీల కారణంగా రహదారి అంతా చిత్తుగా మారింది అడిగేస్తే గుంత ప్రయాణం సాగాలంటే అక్కడి స్థానిక ప్రజలకు కష్టంగా మారని తరుణంలో ఈ అక్రమ ఇసుక లారీలు ఆ రహదారి గుండా నే వెళ్లడంతో ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉన్నది సంబంధిత స్థానికులు ఈ సంబంధం లేని పుష్కరారీలు మా రహదారి గుండా వెళ్ళరాదని పలుమార్లు తెలిపిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక బకాసురుని స్థానిక గ్రామస్తుల మాటను తుంగలో తొక్కి ప్రమాదాలు జరుగుతే మాకేంది అన్నట్టుగా ఇసుకను లారీలతో జోరుగా అదే రహదారి గుండా తరలిస్తున్నారు

## యువత మత్తు పదార్థాలు మానుకోవాలి

### క్రీడల్లో ముందు కొనసాగాలి

వాజేడు మెట్రో తెలంగాణ డైలీ:




ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ కృష్ణ ప్రసాద్ కృష్ణాపురం గ్రామంలోని మాదకద్రవ్యాల నిర్మూలన ప్రోగ్రాంలో నిర్వహించడం జరిగింది అదేవిధంగా యువత డ్రగ్స్ అలవాటుని మానుకోవాలని తెలిపారు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా సేవించినట్టు సమాచారం ఉన్నట్లయితే తక్షణమే 8712670120 ఈ యొక్క నెంబర్ కు సమాచారం అందించి బహుమతి కూడా పొందవచ్చని తెలిపారు పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో డ్రగ్స్ నివారణ పోస్టర్లను అతికించారు ఈ కార్యక్రమంలో ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వరంగల్ కు వెల్నెస్ సెంటర్ మంజూరు:!

### ఫలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృషి.!




హనుమకొండ మెట్రో తెలంగాణ డైలీ:



వరంగల్ లో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు చేసిన ప్రయత్నం ఫలించింది. ఎంపీ కావ్య కృషి ఫలితంగా వరంగల్ కు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం కింద వెల్నెస్ సెంటర్ మంజూరు అయింది. సుదీర్ఘకాలంగా అమలుకు నోచుకొని వరంగల్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య పది రోజులుగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖలతో జరిపిన సంప్రదింపుల ఫలితంగా ఈ వెల్నెస్ సెంటర్ మంజూరు అయింది. దేశవ్యాప్తంగా సుమారు 22 కేంద్రాలకు వెల్నెస్ సెంటర్ లకు మంజూరు ఇవ్వగా అందులో వరంగల్ కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్ర రాజధానిలో ఉన్న వెల్నెస్ సెంటర్ కు వెళ్లడం గాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొండపల్లి లో ఉన్న వెల్నెస్ సెంటర్ కి వెళ్తున్న ఉద్యోగ కుటుంబాలకు వరంగల్ వెల్నెస్ సెంటర్ ప్రతిపాదన తర్వాత అవకాశాలు మెరుగు ఆవుతాయని ఎంపీ పేర్కొన్నారు. వెల్నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు, వ్యాధి నిర్ధారణ తదితర సదుపాయాలు కలగడంతో ఉద్యోగులకు ఉద్యోగ కుటుంబాలకు వైద్య ఆరోగ్య సంబంధిత సౌకర్యం లభిస్తుందని తెలియజేశారు.



## ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల

### ఎన్నికల నేపథ్యంలో సమీక్ష

ఆదిలాబాద్,
మెట్రో తెలంగాణ డైలీ:
పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం కావాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజా సేవాభవన్ లో ఆది లాబాద్ రూరల్ మండల కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలతో సమీక్షా సమా వేశం నిర్వ హించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి ముఖ్య నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు కంది శ్రీని వాస రెడ్డి దిశా నిర్దేశం చేసారు. సర్పంచ్ , ఎంపీటీసీ, జడ్పీటీసి లను పెద్ద సంఖ్యలో గెలుచు కోవాలని సూచించారు. ఆయా మండ లాలు గ్రామా లనుండి గెలవగలిగే సత్తా ఉన్న వారి పేర్లను సేకరించి పరిశీ లిస్తామన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతీ నాయకుడు, కార్యకర్త చిత్త శుద్ధితో పని చేయాలని కోరారు. ఎన్నికలేవైనా కాంగ్రెస్ పార్టీ గెలపే లక్ష్యంగా కష్టపడి కృసి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో ఆది లాబాద్ రూరల్ మండల, గ్రామ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ పండగ ఉత్సవం







నిజామాబాద్ మెట్రో తెలంగాణ డైలీ:
గిరిజనుల పండగ తీజ్ ఉత్సవాలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులుయువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా ఆదివారం నిర్వహించారు. జగదాంబ మాతకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేకలను బలిచేసి అందరూ కలిసి భోజనాలు చేశారు. మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. .. నిజామాబాద్ జిల్లా బంజార సభ్యులందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. నియమా ఇష్టాలతో ఆధ్యాత్మిక గురువైన జగదాంబ మాత సేవలాల్ మహారాజ్ నా ఆశీర్వాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ బిలోజి నాయక్, డాక్టర్ మోతిలాల్, చాంగు బాయ్, రామచంద్రనాయక్ చంద్రకళ, సులోచన, తెలియజేశారు. అదేవిధంగా జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన బంజారా కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.





## ఐఎన్‌టియు సి జిల్లా అటో యూనియన్ లో మండల వాసి

### జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడుగా కట్టకూరు ఉమారావు ఏకగ్రీవం




ముదిగొండ మెట్రో తెలంగాణ డైలీ:
ఖమ్మం జిల్లా ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడుగా మండల కేంద్రమైన ముదిగొండకు చెందిన కట్టకూరు ఉమారావును ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఖమ్మం జిల్లా ఐ ఎన్ టి యు సి అటో యూనియన్ కమిటి అధ్వర్యంలో యూనియన్ ఖమ్మం పార్లమెంటురీ, యూనియన్ నగర కమిటీలను ఎన్నుకొని వారికి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొత్త సీతారాములు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి, యూనియన్ సమస్యలకు, వారి డిమాండ్ కోసం నిత్యం నూతనంగా ఎన్నుకున్న కమిటీ కృషి చేయాలని అన్నారు. అదే విధంగా ఈ ఆగస్టు 15న జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే వైరాలో జరగబోయే ముఖ్యమంత్రి పర్యటనను ఐ ఎన్ టి యు సి అన్ని వర్గాల కార్మికులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా అటో యూనియన్ అధ్యక్షుడుగా నరాల నరేష్ మోహన్ నాయుడు, ఖమ్మం పార్లమెంటురీ నియోజకవర్గం అటో యూనియన్ అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులుగా గూడూరి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బొల్లిని నాగరాజు యాదవ్, నగర ఆటో యూనియన్ అధ్యక్షులుగా వేమా సిల్వరాజ్, వారితో పాటు దేవత గోపాల్, ప్రధాన కార్యదర్శి చిట్టబోయిన లక్ష్మీనారాయణ, కార్యదర్శి బత్తుల ఉపేంద్ర్, కోశాధికారి ఎస్కే సలీం నూతన కమిటికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలం నుంచి జిల్లా కమిటీలో ఎన్నికైన కట్టుకూరు ఉమారావును మండలంలోని ఆటో యూనియన్ సభ్యులు, మండల ప్రజలు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వర రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వృధా పోతున్న త్రాగునీరు పట్టించుకోని అధికారులు

మొగుళ్ళపల్లి మెట్రో తెలంగాణ డైలీ:
మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో పేరుకపోతున్న సమస్యలు ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు విద్యుత్తు సమస్యతో ప్రతిరోజు వీధి దీపాలు మరియు ఇంటి విద్యుత్ త్రాగునీటి సమస్య శానిటేషన్ సమస్యలు గ్రామస్థాయి అధి కారులు పట్టి ంచుకోక పోవ డంతో గ్రామ స్థాయి అధికారులు విస్మ రించడంతో గ్రామంలో అనేక సమస్యలు విత్తనం అవుతున్నాయని గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పిం చడంలో అధికారులు నిర్లక్ష్యం వ్యవ హరించడమే ప్రధాన కారణమని గ్రామస్తులు వాపో తున్నారు గ్రామస్థాయిలో స్పెషల్ ఆఫీసర్ పాలన పూర్తిస్థాయిలో విఫలమైందని గ్రామంలోనీ ప్రజలు ఆగ్రహానికి గురి అవుతున్నారు గ్రామస్థాయి సర్పంచి ఎంపీటీసీ లా పరిపాలన లేకపోతే గ్రామంలోని అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని పట్టించుకోని అధికారులతో. గ్రామ ప్రజలు సతమ తమవుతున్నారని వాపోయారు. ఎస్సీ కాలనీలోని రాగు నీటి పైపులైను పగిలి త్రాగునీరు వృధా పోవడంతో పాటు కలుషితం అవుతున్న గత మూడు నెలలుగా పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ పరిపాలన గ్రామ ప్రజల కు ప్రాణాంతకంగా మారిందని ఇకనైనా గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా అధికారులు మా సమస్యలపై స్పందించి పరిష్కరించాలని పిడిసిల్ల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు



www.epaper.metrotelugu.com
www.metrotelugu.com



## ప్రైవేట్ టీచర్స్ బాధ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలకు పట్టదా

**- సంవత్సరం మొత్తం ఫీజులు వసూలు చేస్తూ జీతాలు మాత్రం ఇవ్వరు**

**- లాభాలు యాజమాన్యాలకు కష్టాలు మాకా..!**

**- ప్రైవేట్ టీచర్స్ మనోవేదన అర్థం చేసుకునేవారే లేరా..!!**

కమలాపూర్ మెట్రో తెలంగాణ డైలీ:

కమలాపూర్ మండల కేంద్రం లోని మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో ప్రైవేట్ స్కూల్స్ లల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బాధ పట్టించుకునే వారే లేరని ప్రైవేట్ టీచర్స్ వాపోతున్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర నుండి మాత్రం సంవత్సరానికి సరి పడా ఫీజులు వసూలు చేసి టీచర్స్ కి మాత్రం 9 నెలలకే జీతాలు ఇవ్వడం దారుణమని అవి కూడా ప్రతీ నేల పూర్తి గా ఇవ్వరని ప్రైవేట్ టీచర్స్ ఆవేదన చెందుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే జీతాలల్లో కటింగ్స్ పెట్టి ప్రైవేట్ టీచర్స్ పొట్ట కొడుతున్నారని టీచర్స్ అంటున్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పీఎఫ్ చెల్లించాలని కానీ అలా స్కూల్స్ యాజమాన్యాలు చెల్లించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రైవేట్ స్కూల్స్ లల్లో పని చేసే టీచర్స్ బాధలు పట్టించుకునే వారే లేరని యాజమాన్యాలు ఎంత విబ్బంది పెట్టినా, జీతాలు సరిగ్గా ఇవ్వకున్నా, లాభలు వారు పొంది మాకు కనీసం జీతాలు కూడా సరిగ్గా ఇవ్వకపోవడం అందులో కూడా కటింగ్స్ పెడితే తాము ఎలా బ్రతికేదని పలువురు ప్రైవేట్ టీచర్స్ తమ బాధ ని ఎవరికీ చెప్పుకోవాలో తెలియక బాధ పడుతున్నామని అంటున్నారు. కుటుంబాన్ని పోషించుకోవాలని తమకు వచ్చిన విద్య ను పది మంది విద్యార్థులకు బోధించాలానే ఒక మంచి సంకల్పం తో తాము పని చేస్తున్నామని మా బాధలు ప్రైవేట్ యాజమ్యాలు పట్టించుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకి అన్ని సౌకర్యాలు కల్పించి,తమ కష్టానికి సరిపడా జీతాలు ఇవ్వాలని తాము లేకపోతె ప్రైవేట్ స్కూల్స్ ఎలా నడుస్తాయని ప్రైవేట్ యాజమాన్యాలకు లాభాలు ఎలా వస్తాయని తమ కష్టాన్ని గుర్తించాలని ప్రైవేట్ స్కూల్స్ లల్లో పని చేసే టీచర్స్ ఆవేదన చెందుతున్నారు.కమలాపూర్ మండల కేంద్రం మరియు వివిధ గ్రామాలల్లో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ లల్లో పని చేస్తున్న దాదాపు రెండు వందల మంది ప్రైవేట్ టీచర్స్ ల గోస ఆలకించాలని వారు ఆవేదన చెందుతున్నారు.

## సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుకు విజయోత్సవ ర్యాలీ

**- కొన్ని ఏండ్ల ఉద్యమాల కళ నెరవేరింది**

**- హైదరాబాద్ లో ఎంఆర్పీఎస్ ర్యాలీ విజయవంతం చెయ్యాలి**

**- అంకిల్ల రాజు మాదిగ పిలుపు**

కమలాపూర్ ,మెట్రో తెలంగాణ డైలీ:

కమలాపూర్ మండల కేంద్రం లో ఎంఆర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు పోడేటి రాజు మాదిగ ఆధ్వర్యం లో జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా వచ్చిన ఎంఆర్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కమలాపూర్ మండల ఇంచార్జ్ అంకిల్ల రాజు మాదిగ హాజరై మాట్లాడుతూ మాదిగల వర్గీకరణ విషయం లో సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు కు అనుకూలంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన హైదరాబాద్ లో జరిగే విజయోత్సవ ర్యాలీకి ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద క్రిష్ణ మాదిగ హాజరవుతారని కావున ప్రతి గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు శనిగరపు రాజు మాదిగ, పుల్ల వర్షిత్ మాదిగ, శనగరపు రమేష్ మాదిగ, ఆనందం మాదిగ, సాంబయ్య శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేటీకరణ,మిలిటరైజేషన్ చేయడాన్ని వ్యతిరేకించండి

**వెస్ట్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్**

హనుమకొండ మెట్రో తెలంగాణ డైలీ:

కార్పోరేటికరణ మరియు మిళితరైజేషన్ ద్వారా నీరు, అడవులు మరియు భూమి నుండి గిరిజనుల వలసలకు వ్యతిరేకంగా ప్రజల జీవితాలను మరియు ఆస్తులను రక్షించడానికి కార్పోరేట్ సంస్థలను రక్షించే పోలీసు బలగాలకు వ్యతిరేకంగా మా ప్రతిఘటన మరియు ప్రజాయుద్ధం చేస్తోంది. ఈ టైమ్‌లో కొన్ని పొరపాట్లు కూడా జరుగుతున్నాయని, వాటిని కొలవాలన్నారు.ముడవెండి, కవాడ్ గ్రామాల్లో నూతనంగా పోలీస్ క్యాంపు ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహించడమే గిరిజనుల మృతికి కారణం. 27 జూలై 2024న, ముదవెండి గ్రామానికి చెందిన కోవాసి బామన్ కుమారుడు 10 సంవత్సరాల వయస్సు గల హిద్మా కోవాసి %ూా+ూా% చేత ప్రెషర్ బాంబు పేలుడులో గాయపడి చికిత్స పొందుతూ అంతకు ముందు మే మహాలో మరణించాడు. ఈ సంఘటనలకు మా పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ తరపున సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు మరియు బంధువులతో మా లోపాలను కొలవాలనుకుంటున్నాము. పిఎల్‌జిఎ ఇంతకుముందు కూడా అడవికి రాకూడదని మరియు దారిలో కొన్ని రోజులు పోలీసు-ఫోర్స్ గురించి ప్రజలకు తెలియజేసిందిఈ ప్రయోజనం కోసమే మా %ూా+%కి మ్యాపింగ్‌ను ప్రజలకు అందించడానికి అవకాశం ఇవ్వబడింది.,పీడియా, ఇత్తవార్, నేంద్ర, కోర్చోలి, తాకమెట్ట వంటి స్థానిక ఆదివాసీలపై మారణకాండలు, బూటకపు ఎన్‌కౌంటర్‌లలో కేంద్ర, రాష్ట్ర బీజేపీ విష్ణు దేవ్‌సాయి ప్రభుత్వం ఆపరేషన్ కాగర్ పేరుతో బస్తర్‌లోనే 80 మందికి%% పైగా అమాయక గిరిజనులను హతమార్చింది. ఈ విధంగా, ఊచకోతలకు బాధ్యత బ్రాహ్మణ హిందుత్వ ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వంపై ఉంది. బాంబులు, బాంబుల కారణంగా అమాయక గిరిజనుల మరణానికి పోలీసు యంత్రాంగం కూడా బాధ్యత వహిస్తుంది. కొత్త క్యాంపులు ఏర్పాటు చేసి, గ్రామాలపై దాడులు చేస్తూ, ఇళ్లను, ఆస్తులను దోచుకుంటున్నారు, అమాయక గ్రామస్తులను అరెస్టు చేసి, మహిళలను చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారు. అందువల్ల ప్రజల ప్రాణాలను, ఆస్తులనుఆదివాసీలపై జరుగుతున్న మారణకాండలు, బూటకపు ఎన్‌కౌంటర్‌లను బట్టబయలు చేయడం ద్వారా మీరు సత్యాన్ని దేశం ముందు, ప్రపంచం ముందు విశ్వసిస్తున్నారని మా వెస్ట్ బస్తర్ డివిజన్ కమిటీ తరపున ప్రియమైన జర్నలిస్టు మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము. కానీ కొన్ని విషయాలు మీడియా మరియు పేపర్లలో కూడా ప్రచారం చేయబడుతున్నాయి, మీరు సంస్థ ద్వారా వాటిని మెరుగుపరచాలి. కాపాడాలని మా పిఎల్‌జిఎ నిరసన తెలుపుతోంది.అమాయక గ్రామస్తులను అరెస్టు చేయడం, మహిళలను చిత్రహింసలు పెట్టి చంపడం. అందువల్ల ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడాలని మా పిఎల్‌జిఎ నిరసన తెలుపుతోంది.ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండలు, బూటకపు ఎన్‌కౌంటర్‌లను బట్టబయలు చేయడం ద్వారా మీరు సత్యాన్ని దేశం ముందు, ప్రపంచం ముందు విశ్వసిస్తున్నారని మా వెస్ట్ బస్తర్ డివిజన్ కమిటీ తరపున ప్రియమైన జర్నలిస్టు మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము. కానీ కొన్ని విషయాలు మీడియా మరియు పేపర్లలో కూడా ప్రచారం చేయబడుతున్నాయి, మీరు సంస్థ ద్వారా వాటిని మెరుగుపరచాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు ) వెస్ట్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల ,మెట్రో తెలంగాణ డైలీ:

హనుమకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపుల నివారణ కు పోలీసు మరియు ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వైన్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని వెంటనే గుర్తించి,లైసెన్సు రద్దు చేసి, కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పటిక అమ్మేవారిని గుర్తించి సంబంధిత అధికారుల ముందే బైండోవర్లు చేయాలన్నారు.గ్రామాలలో బెల్ట్ షాపు నివారణ, నాటుసారాయి తయారు, రవాణా, సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి బెల్లం,మద్యం తెచ్చే వారిపై కఠినంగా వ్యవరించాలని ఆదేశించారు. గంజాయి, మత్తు పదార్థాలు, అక్రమంగా మద్యం సరఫరా చేసే వారిపై, వ్యాపారం చేసేవారి పై రహస్యంగా సమాచారం సేకరించి, పట్టుకుని కేసులు నమోదు చేయాలన్నారు.



## హెూటల్ యజమానులు నిబంధనలు పాటించాలి

**ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్**

ములుగు , మెట్రో తెలంగాణ డైలీ:

మండలంలోని హెూటల్ .రెస్టారెంట్ల యజమానులు కచ్చితంగా ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నిబంధనలు పాటించాలని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఏటూరు నాగారం .ఎస్సై తాజుద్దీన్. అన్నారు. మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఆదివారం హెూటల్ యజమాన్యులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వ్యాపా రస్తులు తమ వ్యాపార సము దాయాల ముందు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానమని అన్నారు.దొంగతనాలు జరిగినప్పుడు. నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉప యోగ పడతాయని సిసి కెమెరాల మూడవ నిఘానేత్రం ప్రాముఖ్యత ను వ్యాపారులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూటలలో వంటనూనె రీసైక్లింగ్ చేస్తున్నారని. వంట మాస్టర్లు కూడా సరైన శుభ్రత పాటించకపోవడాన్ని గమనించామ%శీ%. నిషేధిత రంగులు అధిక మోతాదులో మసాలా వాడకాన్ని ఆహార తయారీ ఉత్పత్తి విక్రయదారులు. చట్టానికి లోబడి వ్యాపారాలు చేయాల్సి ఉంటుందన్నారు. చాలామంది వ్యాపా రులు నిబంధనలు పాటించడం లేదు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. ఆహార భద్రత అమల్లో భాగంగా ఉత్పత్తిదారులు లైసెన్సు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ఎప్పు

డైనా నాణ్యత లేని ఆహారం అందిస్తే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.చాలా రోజులు నిల్వ ఉంచిన. కుళ్ళిపోయిన . చికెన్ .రొయ్యలు చేపలు. లాభ ప్రేక్షతో నిల్వ మాంసాన్ని విక్రయించరాదన్నారు.తీసుకున్న డబ్బుకు నాణ్యమైన మాంసాహార భోజనం సరఫరా చేయకుండా కక్కుర్తి పడి. నిలువ ఉంచిన కుళ్ళిన మాంసాహార పదార్థాలను

విక్రయిస్తున్నారని ఆరోపణలు విని

పిస్తున్నాయి. అవి నాణ్యత లేక పోవడంతో సరిగ్గా జీర్ణం కావడం లేదు కల్తీ నూనెలు ఆహార పదార్థాలు వాడడమే దానికి కారణమని తెలుస్తుంది.0 నిలువ మాంసంతో ఆహార పదార్థాల తయారీ దుర్వాసన రాకుండా జాగ్రత్తలు పడుతూ. డి ఫ్రీజర్ లో రోజుల తరబడి మాంసం. కల్తీ నూనె మసాలా దినుసులు వాడకం. అలా ప్రమాదకరమని అన్నారు. కనీస నిబంధనలు పాటించని యజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు హెూటల్ యజమాన్యులు తదితరులు పాల్గొన్నారు

www.epaper.metrotelugu.com
www.metrotelugu.com



## రాఘవ రెడ్డికి చాడ శుభాకాంక్షలు:!

హనుమకొండ,మెట్రో తెలంగాణ డైలీ

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత టేకులగూడెంలోని జంగా రాఘవరెడ్డి ఇంటికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు తక్కల్లపల్లి శ్రీనివాసరావు హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి రాఘవరెడ్డి కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లా డుతూ స్టేట్ ఆయిల్ సీడ్స్ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వ హించుతూ రాష్ట్రంలో రైతులు అగ్రగామిగా నిలబడే విధంగా రాఘవరెడ్డి ముందుకు పోతాడని అన్నాడు. ప్రతి జిల్లాలో రైతులు ఆయిల్ సీడ్స్ పంటలు పండించే విధంగా ప్రోత్సహించాలన్నారు. దానికి తగ్గ మార్కెటు ఉత్పత్తిని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. రైతు అంటే దేశానికి రాజు అనే విధంగా రాఘవరెడ్డి పనిచేస్తాడని అన్నాడు. రాఘవరెడ్డి నిర్వహించే బాధ్యతలకు ఉపయోగపడే ఏ లాంటి సహాయమైనా సిపిఐ పార్టీ చేస్తుందన్నారు. జంగా రాఘవ రెడ్డికి సిపిఐ పార్టీకి వ్యక్తిగతంగా నాకు కూడా సుదీర్ఘకాలంగా తమ అనుభవాలను భావాలను పంచుకుంటూ ముందుకు పోతున్నామన్నారు మునుముందు కూడా అలానే ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తక్కలపల్లి శ్రీనివాసరావు సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి దర్గా కాజీపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అధికారులతో పరకాల ఎమ్మెల్యే సమావేశం:!



హనుమకొండ

మెట్రో తెలంగాణ డైలీ

పోలీసు ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వైన్ షాప్ నిర్వా హకులు అమ్మే మద్యాన్ని ఎంఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని గుర్తించి కేసులు నమోదుచేయాలని గ్రామాల్లో బెల్ట్ షాపుల నివారణకు చర్యలు చేపట్టాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు హనుమకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం పోలీస్ ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.

## సర్దార్ సర్వాయిపాపన్న

### గౌడ సేవ పురస్కార్ అవార్డు అందుకున్న పొన్నం భిక్షపతి గౌడ్

టేకుమట్ల మెట్రో తెలంగాణ డైలీ:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన పున్నమిక్షపతి గౌడ్ జైగౌడసేన జాతీయ సంఘము ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కే%శీ%ద్ర%శీ%లో మోర్ల ఏడుకొండలుగౌడ్ అధ్యక్షతన వివిధ రంగాల్లో సేవలు అందించిన గౌడ అనిముత్యాలకు సేవ పురస్కారాలు అందజేశారు ఈ కార్యక్రమం లో సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట ఉపాధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భముగా పొన్నం భిక్షపతి గౌడ్ మాట్లాడుతు భూపాలపల్లి జిల్లాలో చెట్టు పై నుండి పడిన గీతా వృత్తిదారులకు ప్రభుత్వ%శీ% ద్వారా రావాల్సిన ఎక్సగ్రేషియా కానీ బీసీ సంక్షేమశాఖ ద్వారా రావాల్సిన హాస్పటల్ ఖర్చులు చనిపోయిన వారికి దహన సంస్కారాలకు మా సంఘము వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ సహకారంతో ఎంతో మందికి ఆర్థిక సహాయ సహకారాలు అంది%శీ%చినట్లు భిక్షపతి గౌడ్ తెలిపారు అలాగే సర్వాయిపాపన్న అందించిన స్ఫూర్తితో గౌడ కులస్తులను ఏకం చేసి బహుజనులను చైతన్యం చేస్తు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గ%శీ%లో ఎం ఎల్ ఏ గా పోటీ చేసి సర్వాయిపాపన్న వారసునిగా బహుజన జాతులకు మార్గదర్శిగా నిలిచినందుకు ఈ పురస్కారం రావటం ఆనందంగా ఉందని ఇదే స్ఫూర్తితో మరింత సామాజిక సేవకార్యక్రమాలు అందిస్తానని భిక్షపతి గౌడ్ అన్నారు హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమానికి సర్దార్ సర్వాయిపాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ రిటైర్డ్ డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ గౌడ హాస్టల్ అద్యక్షులు మోతె చక్రవర్తి గౌడ్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ వివిధ గౌడ సంఘాల నాయకులు అంబాల నారాయణ గౌడ్ నక్కా కృష్ణాగౌడ్ నోముల సిద్దు గౌడ్ సినీ దర్శకుడు ముక్కెర వినయ్ బాబు గౌడ్ జిబిఎన్ చైర్మన్ చీకటి ప్రభాకర్ గౌడ్ పంజాల శ్రవణ్ గౌడ్ కలర్ సత్తన్న గౌడ్ న%శీ%గెడ్డ రంగారావు గౌడ్ తెలుగు రాష్టల గౌడ సోదరులు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా దినరేష్ నాయక్ నియామకం.

మహబూబ్ నగర్,

మెట్రో తెలంగాణ డైలీ:



భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నరేష్ నాయక్ ను నియమించారు. భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గకి మరియు గిరిజన మోర్చా అధ్యక్షులు గోవిందు నాయక్ కి, జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు నరేష్ నాయక్ తెలిపారు . పార్టీకి చేసిన సేవలను గుర్తించి నమ్మి భారతీయ జనతా పార్టీ పాలమూరు జిల్లా గిరిజన మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు జిల్లా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ అదేవిధంగా కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు . ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందున భారతీయ జనతా పార్టీకి ఎల్లవేళలా నీతి నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు.

## వాయునాడు బాధితుల కోసం సిపిఐ విరాళాలు సేకరణ



భూపాలపల్లిమెట్రో తెలంగాణ డైలీ: )

జయశంకర్ జిల్లా భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వాయినాడు బాధితుల కోసం విరాళా సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సక్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాయినాడు విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వాయినాడు పర్యటన చేయగా ఇంతవరకు జాతీయ విపత్తుగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కేరళ వాయినాడు బాధితుల అండగా సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వర్తక వ్యాపార దుకాణాలలో విరాళాలు సేకరించడం జరిగిందని తెలిపారు. సేకరించిన విరాళాలన్నీ కూడా కేరళ సీఎం సహాయ నిధికి పంపించడం జరుగుతుందని తెలిపారు.సినీ నటులు, క్రికెట్ క్రీడాకారులు, వ్యాపార సంస్థలందరూ కూడా కేరళ వరద బాధితులకు అండగా నిలవాలని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కమిటీ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, యాకూబ్ భాష, పీక రవి, గోనెల తిరుపతి,ఏకు రాములు, గోలి లావణ్య, పుప్పల వనిత, గడ్డం స్వరూప,వాసం రజిత, శ్రీలత, రజిత, చందన తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానం అమలుచేయాలి

### -విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటం

మహబూబ్ నగర్

మెట్రో తెలంగాణ డైలీ:




త్యాగాలు, పోరాటాలే ద్వేయంగా అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్ఐ ) పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సి.రాజు అన్నారు. ఆదివారం సురవరం వెంకటరమణ భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్య విధానం అమలు, విద్యా కాషాయకరణ కు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని, మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 12 నుండి ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు విద్యాసంస్థల వద్ద ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాలను ఎగురవేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమ వారసత్వంతో, కార్పొరేట్ విద్య వ్యవస్థ పాలకుల అనాలోచిత సంస్కరణ పై మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన కోరారు. స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో ఏర్పాటు కాబడి నేటికీ 88సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ వసంతాలు అడిగిపెట్టి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు, మెకాలే విద్యా విధానం మాకొద్దంటూ విద్య రంగంలో సంస్కరణ కోసం పోరాడి కొఠారి కమిషన్ సిఫారసుల అమలు చేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్ దే అన్నారు ధరలు అనుగుణంగా మేస్చార్జీలు స్కాలర్షిప్స్ పెంపు కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు, అశ్లీల సాహిత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందన్నారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పోరాడాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ పోరాటం చారిత్రాత్మకమైనది అన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊడిగం చేస్తూ జాతీయ నూతన విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని ధ్వంసం చేసే కుట్రలను తిప్పికొడతామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ జిల్లా నాయకులు రాజేష్ మధు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## కొడారి రమేష్ యాదవ్ కు జర్నలిస్టుల ఆత్మీయ పరామర్శ

### మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య మృతి తీరని లోటు

**-టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంఘం**

**- జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్**

భూపాలపల్లి మెట్రో తెలంగాణ డైలీ:

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ ను జర్నలిస్టులు ఆదివారం ఆత్మీయంగా పరామర్శించారు. ఆయన తండ్రి ఇస్సిపేట గ్రామ మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య యాదవ్ శుక్రవారం రోజున మృతి చెందారు. కాగా టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడు నిమ్మల భద్రయ్య, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ మండల ఉపాధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మురారి మనోజ్ లు ఆదివారం రోజున కొడారి రమేష్ యాదవ్ ను ఆత్మీయంగా పరామర్శించారు. కొడారి కొంరయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మహేందర్ గౌడ్ మాట్లాడారు. కొడారి కొంరయ్య యాదవ్ మృతి ఇస్సిపేట గ్రామానికి తీరని లోటని, గ్రామ సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కొడారి కొంరయ్య యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

